తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
01 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

## ○ విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి ○ బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష




**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాలోని వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలతో బీసీ జేఏసీ, సాధిక్ ఫౌండేశన్ ఆద్వర్యంలో శనివారం సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి విద్యారంగానికి 18 శాతం నిధులు కేటాయించాలని చెఫిన సిఫారసులు సరి చేసుకోవాలని సూచించారు. 18 శాతం నిధులు ఎలా ఖర్చుపెడతారో స్పష్టత లేదన్నారు. జిల్లాల వారీగా విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. హైకోర్టు అడ్వకేట్, సామాజిక ఉద్యమకారుడు సాదిక్ అలీ మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 6 నుండి 7 శాతం వరకు బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించారని అన్నారు. రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈనెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదిశగా తమ పోరాటం కొనసాగుతుందని, పౌర సమాజాన్ని జాగృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సమావేశంలో నల్లవెల్లి శంకర్, బుచ్చిరెడ్డి, నీతా రెడ్డి, మల్లేశం,కిరణ్, ఉమామహేశ్వర్, కుమార్,సంతోష్, రాజు,సుధాకర్,రాజేందర్, మాలిక్,అరుణ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై

# మక్కువ పెంచుకోవాలి

## ○ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ (జనంసాక్షి):** విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వాణి విద్యాలయంలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలను ఆయన సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతికత మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్ద ఆగి విద్యార్థులతో మాట్లాడి వారి ఆలోచనా విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ప్రభుత్వ విప్ అన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగం కీలకమని, చిన్ననాటి నుంచే పరిశోధనా మనస్తత్వం అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి జీవితంలో భాగమవ్వాలని, ప్రశ్నించే స్వభావం మిగతా 7లో

# ఘనంగా నేషనల్ సైన్స్ డే




**సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాణి డిగ్రీ పీజీ కాలేజీ శనివారం నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ సంతోష్ ,రజిత ప్రోగ్రాం ఆర్గనైజర్ మహేష్ పాల్గొని జాతీయ సైన్స్ దినోత్సవం - 2026 ' విజ్ఞాన శాస్త్రంలో మహిళలు,విక్సిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం ' అనే ఇతివృత్తాన్ని జరుపుకుంటుందన్నారు. శాస్త్రీయ పరిశోధన మహిళల నేతృత్వంలోని ఆవిష్కరణల పట్ల యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబి స్తుందన్నారు., ఇది భారతదేశాన్ని స్వావలంబన భవిష్యత్తు వైపు నడిపిస్తుంది విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. వారిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు యువజన సంఘాల నాయకులు సిద్ధార్థ నితిన్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు మార్చి 1 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మిటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఆవుల మందపై పులి దాడి

**జగిత్యాల 28 జనంసాక్షి జిల్లా క్రైమ్**

జగిత్యాల జిల్లాలోని భీమారం మండలం మోత్కరావుపేట గ్రామంలో డంపింగ్ యార్డ్ కు సమీపంలో ఉన్న ఓ రైతు ఆవుల మందను నిల్పగా రాత్రి వేళల్లో అట్టి మూడు ఆవులపై పులి దాడి చేసినట్లు సంబంధిత ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పులి సంచారం పట్ల జిల్లా ఫారెస్ట్ అధికారి సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో ఉంచారు. ఆవుల తలపై పులి పంజా విసరడంతో మూడు ఆవులు గాయాలయ్యాయని వెటర్నరీ డాక్టర్ వెన్నెల తెలిపారు. అట్టి ఆవులకు చికిత్స అందించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఏది ఏమైనాప్పటికిని రాత్రి వేళల్లో పులి సంచారం పట్ల సమీప గ్రామాల్లో భయాందోళనలు గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు రాత్రి వేళలో నిగా చేస్తున్నట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడవిలోకి వెళ్ళవద్దని రైతులను గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు మొయినుద్దీన్, సుబ్బారావు, రాజేశం, పద్మారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

## సర్ సివి రామన్ కు ఘన నివాళి : అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సర్ సివి రామన్ భారతదేశ వైజ్ఞానిక రంగానికి ఎనలేని సేవలు చేశారని, వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని ప్రదానం చేయడం జరిగినదని భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను పొందిన గొప్ప శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో, కరీంనగర్ లోని భగత్ నగర్ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో, మంకమ్మతోటలో అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో, వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో నిర్వహించినటువంటి సైన్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సర్ సివి రామన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రత్యేకంగా రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ నేడు ప్రాచుర్యంలోకి పొందడానికి కారణం వారి కఠోర శ్రమ, ధృఢ సంకల్పమని గుర్తు చేశారు. యువత విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారు చూపెట్టినటువంటి మార్గాన్ని అనుసరించి నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని సూచించారు. నేడు భారతదేశం సైన్స్ రంగంలో ఎనలేని అభివృద్ధి సాధిస్తుందని మరియు శాస్త్రవేత్తలు సైతం అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. సివి రామన్ విశిష్టతను తెలియపరిచే విధంగా ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆలోచింపజేసాయి. విద్యార్థుల్లో సైన్స్ శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడమే కాకుండా దానిలో పట్టు సాధించే విధంగా కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం



గంభీరావుపేట ఫిబ్రవరి 28 (జనం సాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన పౌరహ క్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని.సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ . ఆర్ ఐ సత్యనారాయణ ఎంపీ ఓ సుధాకర్. సోషల్ వెల్ఫేర్ అధికారి భూదేవి హెడ్ కానిస్టేబుల్ చంద్రారెడ్డి. కార్యదర్శి చంద్రశేఖర్. కానిస్టేబుల్ సాయికిరణ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్కే జాఫర్ శనివారం పదవీ విరమణ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఘనంగా సన్మానించి 2 సంవత్సరాల ఆయన సేవలను కొనియాడారు. గ్రామపంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన జాఫర్ గతంలో సీఈవో ఆఫీసులో అటెండర్గా పనిచేసి ప్రమోషన్ పై గంభీరావుపేట మండలంలోని ఎక్కువ గ్రామపంచాయతీలలో కార్యదర్శిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి, నారాయణపూర్ గ్రామాలలో బాధ్యతలు నిర్వర్తించి ప్రజల మన్ననలను పొందడం జరిగిందన్నారు. ఉద్యోగరీత్యా పదవీ విరమణ సాధారణమైనప్పటికి ప్రజల మనసులను దోచుకునే విధంగా పనిచేయడం ఉద్యోగికి ఉన్న గొప్ప లక్షణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు నిర్మల మహేందర్, దొమ్మాటి వెంకటలక్ష్మి, సాయి కృష్ణ, జెల్ల రవి, దివ్యభారతి, షేక్ సమద్, బాలు, అంబటి పద్మ, నాయకులు షేక్ సాదుల్లా, మోతె లక్ష్మారెడ్డి, లదునూరు హనుమాన్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పౌర హక్కులను కాపాడడం మన అందరి బాధ్యత
### ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి కరుణాకర్



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి బి. కరుణాకర్ పాల్గొని పౌరుల హక్కులను కాపాడడం మన బాధ్యత అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరుణాకర్ మాట్లాడుతూ ఇప్పటికి కొన్ని గ్రామాలలో కుల వివక్ష పోలేదన్నారు. ఎక్కడో ఒకచోట హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి నడుస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలను సమాజానికి దూరంగా ఉంచే విధంగా అగ్రవర్ణాలు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎలాంటి తారతమ్యం లేకుండా అందరం సమానమనే భావన రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రతి పౌరునికి హక్కులు, బాధ్యతలు విధులు సమానంగా ఉన్నాయన్నారు. అధికారులు కూడా అందరిని సమానంగా చూడాలని లేనియెడల చట్టం ఎవరినైనా శిక్షించక తప్పదు అన్నారు. అనంతరం జిపిఓ ప్రకాష్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎస్కే సాబేర బేగం, హెడ్ కానిస్టేబుల్ ఎస్కే షబ్బీర్, నారాయణపూర్ జిపిఓ ప్రకాష్, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు షేక్ గౌస్, నిమ్మ సుధాకర్రెడ్డి, వంగర్ లక్ష్మణ్, నల్ల పర్వరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కళ నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**ఏఎంసి చైర్పర్సన్ షేక్ సాబేర బేగం గౌస్**



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పేదవాడి సొంతింటి కళ నెరవేర్చినారని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని ఏఎంసి చైర్పర్సన్ సాబేరా బేగం గౌస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ముగ్గురికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు శారద తిరుపతి, లత, దేవయ్య, అగుళ్ల స్వామిలు ఏఎంసి చైర్పర్సన్ షేక్ సాబేరా బేగం గౌస్ మండల కాంగ్రెస్ అధ్యక్షుల సద్ది లక్ష్మారెడ్డి, స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్లను ఉపసర్పంచ్ పాలకవర్గాన్ని కాంగ్రెస్ నాయకులను గృహప్రవేశాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా షేక్ సాబేరా బేగం గౌస్, మండల కాంగ్రెస్ అమ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి విడుత 3600 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని గృహప్రవేశాల అనంతరం రెండవ విడత మరో 3600 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన త్వరగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని వారు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక నుండి మొదలు బిల్లుల వరకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పనులను అధికారులలో త్వరితగతిన పూర్తి చేయించడం జరిగిందన్నారు. సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించి గృహప్రవేశాలు చేయించాలని ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు మద్రి శ్రీనివాస్రెడ్డి, చేకూరి రాజేష్ గుప్త, గుగూరి శ్రీనివాస్రెడ్డి, మేండె శ్రీనివాస్ యాదవ్, బండారి బాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాలుగా పోలీసు సేవలు అందించిన పోలీసులకు ఘన వీడ్కోలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని,కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం. నిర్వహించారు.శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర.పోలీసు వ్యవస్థలో దశాబ్దాల పాటు నిస్వార్థ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారుల సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై డి. శ్రీరామ్ మరియు కలెక్టర్ ఆఫీస్ ఎస్సై డి. ఉదయ్ శేకర్ ల పదవీ విరమణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ పదవీ విరమణ పొందుతున్న అధికారులను, వారి సతీమణులను శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా ఉంటూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించడం గర్వకారణమని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో వీరి పాత్రను అభినందించారు.కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై డి. శ్రీరామ్ మరియు ఎస్సై డి. ఉదయ్ శేకర్ 1989లో పోలీసు కానిస్టేబుల్స్గా తమ వృత్తి జీవితాన్ని ప్రారంభించి, సుమారు 37 ఏళ్ల పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో అత్యుత్తమ సేవలు అందించారు. వీరిద్దరి సుదీర్ఘ ప్రస్థానం నిబద్ధతతో కూడినదని, దశాబ్దాల పాటు ప్రజల రక్షణ కోసం వారు చేసిన కృషి వెలకట్టలేనిదని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా కొనియాడారు.పోలీసు విధుల్లో వారు గడించిన అపారమైన అనుభవం, వృత్తి పట్ల చూపిన అంకితభావం నేటి యువ పోలీసు అధికారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు. క్లిష్ట సమయాల్లోనూ ధైర్యంగా బాధ్యతలు నిర్వహించి, వ్యవస్థలో తమదైన ముద్ర వేసిన ఇలాంటి అధికారుల సేవలను శాఖ ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని ఆయన అభినందించారు.పదవీ విరమణ అనంతరం వీరు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సంతోష్, కృష్ణ, పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య అధికారులకు సాదరంగా వీడ్కోలు పలికారు.

## గల్ఫ్ మృతుల కుటుంబాల దీనస్థితిపై అధ్యయనం
### ఢిల్లీ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ పర్యటన



**ముస్తాబాద్ ఫిబ్రవరి 28( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలో గల్ఫ్ దేశాలలో ఉపాధి కోసం వెళ్లి ఆకస్మికంగా మరణిస్తున్న కార్మికుల కుటుంబాల పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను జాతీయ స్థాయిలో వెలుగులోకి తెచ్చేందుకు ఢిల్లీకి చెందిన ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్, గూడెం, పోతుగల్ వేములవాడ కేంద్రంలో పర్యటించారు. మరణించిన తర్వాత మృతదేహం స్వదేశానికి రావడానికి ఎన్ని రోజులు పట్టింది, ప్రభుత్వం నుండి ఏవైనా ఆర్థిక సాయం అందిందా వంటి వివరాలను జనగామ శ్రీనివాస్ 20 సంవత్సరాలు దుబాయిలో ఉండి వలస కార్మికుల సమస్యలను వివరంగా తెలిపారు. కొంతమంది యాక్సిడెంట్ .బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పనులు చేసుకుంటూ మృతి చెందిన తర్వాత ఎన్ని రోజులకు ఇండియాకు పంపించాము పూర్తిస్థాయిలో నివేదికను. వివరించారు ఆమె ఆరా తీశారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులు మరణించినప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను అధ్యయనం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండల పరిషత్ మాజీ కో అప్షన్ సభ్యులు యం.ఏ.మోహిద్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు. నాయకులు సమిండ్ల శ్రీనివాస్, నరేష్,అజిత్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం బీసీలకు 60 వేల కోట్లు కేటాయించి, బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలి

### శీలం స్వామి



**ముస్తాబాద్ ఫిబ్రవరి 28( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో బీసీలకు 60 వేల కోట్లు కేటాయించాలని, అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట సభను నిర్వహించి పార్టీ అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని, అందులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అమలు చేస్తామని చెప్పిందని, అలాగే ప్రతి ఏటా రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయించి ఐదు సంవత్సరాలలో బీసీలకు ఒక లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం బడ్జెట్ లో 9 వేల కోట్లు కేటాయించి అందులో కేవలం 5 వేల కోట్లు ఖర్చు చేసిందని తర్వాతి సంవత్సరంలో 11 వేల కోట్లు కేటాయించి దానిని కూడా పూర్తిగా కర్చుచేయడంలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాకముందు ఇస్తానన్న విధంగా బీసీలకు బాకీ ఉన్న డబ్బులను కలుపుకొని ఈసారి బడ్జెట్లో 60 వేల కోట్లు కేటాయించాలని అలాగే కేటాయింపు డబ్బులు అంకెలకే పరిమితం కాకుండా 60 శాతం ఉన్న బీసీ జనాభాకు అభివృద్ధి, సంక్షేమం కొరకు పూర్తిస్థాయిలో ఖర్చుచేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో ఉంటే మాట ఇచ్చినట్టుగా బడ్జెట్ ను కేటాయించి బీసీ స్టడీ సర్కిల్ లు, కొత్త బీసీ గురుకులాలు, ప్రత్యేక బీసీ పాఠశాలలు, బీసీ కులవృత్తుల కార్పొరేషన్లు, బీసీ కుల వృత్తుల పథకాలు, బీసీ ప్రోత్సాహకాలు అందించాలని పల్లెల్లో, పట్టణాలలో బీసీ ఐక్యత భవనాలు కట్టించాలని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు చూపాలని లేనిపక్షంలో ప్రభుత్వంపై బీసీ మేధావులు, నిరుద్యోగులు, కార్మికులు, రైతులు అందరూ కూడా ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు జాల బిక్షపతి, పుల్లూరి రవి, బద్ద వెంకటి, మోతే నర్సింలు, బద్ద నాంపెల్లి, నీరటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వీణవంక ఫిబ్రవరి 28 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని12 గ్రామాలకు గాను 26 మంది లబ్ధిదారులకు 9 లక్షల 52 వెయ్యిలు 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడం జరిగింది.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య యాదవ్, సర్పంచులు అప్పల తిరుమల -శంకర్,కళ కొండ సరోజన - మధుకర్ రెడ్డి, అందె శ్రీమతి - అలె మధుసూదన్,గ్రామ అధ్యక్షులు ఎల్లుపల్లి లక్ష్మణ్,తోకల సంపత్ రెడ్డి,అవాల రామకృష్ణ తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)జిల్లా కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది.పాఠశాల ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.విద్యార్థులు తమ సృజనాత్మకతో వివిధ రకాల ప్రదర్శన లను అతిథులు ఔత్సాహికంగా తిలకించారు.ఈ కార్యక్రమంలో స్థానిక 37 వ వార్డ్‌కౌన్సిలర్ అరికల ప్రభాకర్ యాదవ్,13 వ వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,,డీఈఓ రాజు,కరెస్పాండెంట్ విజయ రాంరెడ్డి,ప్రిన్సిపాల్ సునీత పద్మిని,పాఠశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం లో నగరవాసి మృతి



**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**ఉన్నత విద్య కోసం లండన్ వెళ్లిన జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువకుడు అక్కడ మృతి చెందాడు. అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ చనిపోయాడు. నగరంలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన కామినేని సాయిశ్రీకర్(26) లండన్ లో ఎంఎస్ చదవడానికి వెళ్లాడు. అక్కడ చదువు పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నాడు. లండన్‌లోని క్రాయ్డన్ ప్రాంతంలో అద్దె ఇంటిలో అతడు ఉంటున్నాడు. ఈ క్రమంలో అతడు ఉంటున్న నివాసంలో మంగళవారం రాత్రి ప్రమాద వశాత్తు భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన కామినేని సాయి శ్రీకర్ (26) మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశాడు.

**తీవ్ర విషాదం..**

అగ్ని ప్రమాదంలో సాయి శ్రీకర్తో పాటు నివాసం ఉంటున్న ఏపీలోని కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన గొంతి అభిషేక్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ శ్రీకర్ మాత్రం ఆస్పత్రిలో చనిపోయాడు. మరో రూమ్‌మేట్ మంటల నుంచి బయట పడినా గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా శ్రీకర్ మరణ వార్త తెలియడంతో ఆయన తల్లిదండ్రులు కామినేని ఆంజనేయ ప్రసాద్, పోకల రేణుక గుండెలవిసేలా రోదిస్తున్నారు. శ్రీనగర్ కాలనీలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఆయన తల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యురాలిగా పనిచేస్తున్నారు. మృతదే హాన్ని స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు..

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామానికి చెందిన పేరాల సుకోపాల కి రూ. 1.00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సుకోపల నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహా య నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1.00 లక్షలు మం జూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయ కులు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకుసదరు బాధితకుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## దేవునిపల్లి పాఠశాలలో'అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు విద్యార్థులకు పోలీసుల దిశానిర్దేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్ ప్రయాణాల పట్ల విద్యార్థులకు పోలీసుల అవగాహన పిపిటి ప్రదర్శన ద్వారా రోడ్డు ప్రమాదాల భీభత్సాన్ని వివరి ంచిన పోలీసులు.ఆకట్టుకున్న పోలీస్ కళాబృందం ప్రదర్శన రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, వేసవి జాగ్రత్తలపై చైతన్య ం.తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టి అరైవ్–అలైవ్'రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా, కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవునిపల్లి సబ్-ఇన్ స్పెక్టర్ రంజిత్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చిన్న వయసులో వాహనాలు నడపడం మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ఘోర ప్రమాదాలను పీపీటీ ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ ప్రమాదాలు కేవలం గాయాలతో ముగియవని, అవి నిండు ప్రాణాలను బలితీసుకోవడమే కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును మరియు వారి కుటుంబాలను ఎలా నాశనం చేస్తాయో అర్థమయ్యేలా వివరించి హెచ్చరించారు.మద్యం మత్తులో వాహనం నడపడం అనేది ప్రాణాలను పణంగా పెట్టడమేనని, అలాగే హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే ప్రాణనష్టాన్ని ఆవేదనతో గుర్తుచేశారు. హెల్మెట్ అనేది పోలీసుల జరిమానాల కోసం కాదు, అది మీ ప్రాణాలను కాపాడే కవచం అని స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ కళాబృందం ఇన్-ఛార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామచ తిరుపతి బృందం తమ పాటల ద్వారా రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే 1930, మహిళల రక్షణ కోసం షీ టీమ్ నంబర్ 8712686094, అత్యవసర సేవల కోసం 100 కాల్ చేయాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమశిక్షణతో చదువుకుని లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పీసీ భాను,పాఠశాల హెడ్ మాస్టర్ గంగా కిషన్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమేష్, రాజు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రంగి హై స్కూల్‌లో జాతీయ సైన్స్ డే



**రుద్రంగి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**రుద్రంగి పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పరికరాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే . సమ్మి రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని నూతన అన్వేషణలకై శాస్త్రీయ వైఖరినే అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు బి. అంజలి, బి. మోహన్.గడప వేణు కుమార్, మిగతా ఉపాధ్యాయులు వసంత్, బాలరాజ్ , సుమతి, సరిత దేవి, పూర్ణిమ, వర్షల, రమణారెడ్డి, , గోపి ,హనుమంతు, సురేష్, సతీష్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆంధ్వర్యంలో అమర్ టైలర్ మోహన్‌కు సన్మానం



**కమ్మర్పల్లి ఫిబ్రవరి 28( జనంసాక్షి)** అంతర్జా తీయ దర్జీ దినోత్సవం సందర్భ ంగా లైన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో శనివారం రోజున అమర్ టైలర్ యాజమాని ఉరం గంటి మోహన్ ను శాలువా మేమోంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో దర్జీ లు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మనిషి అందాన్ని హుందాతనాన్ని సంస్కారాన్ని వేసుకునే బట్టలను బట్టి ప్రతిబింబిస్తుందని అన్నారు.అలాగే అమర్ టైలర్ ఊరంగంటి మోహన్ మాట్లాడుతూ తను సుమారు 40 సంవత్సరాలుగా టైలర్ వృత్తినే దైవంగా భావిస్తూ కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందిస్తున్నానని,నేటి సమాజంలో రెడీమేడ్ దుస్తులకు సాటిగా టైలర్స్ కూడా తమ పనితనాన్ని నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ కస్టమర్లకు నాణ్యమైన బట్టలు కుట్టించాలని కోరారు. దర్జీ దినోత్సవం సందర్భంగా తనను సన్మానించిన లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోశాధికారి తెడ్డు రమేష్, క్లబ్ సభ్యులు చింత ప్రదీప్,బద్దం రాజశేఖర్ పాల్గొన్నారు.

# సైన్స్ మనవళికి రాబోయే రోజుల్లో ఉపయోగపడే విదంగా విద్యార్థులు కృషి చేయాలి



**కథలాపూర్ ఫిబ్రవరి 28(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ రకాలైన సైన్స్ ప్రయోగాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. వివిధ రకాలైన సైన్స్ పటాలను ముగ్గుల రూపంలో చాలా చక్కగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా శ్రీ వనతడుపుల రవికుమార్,ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ,విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం ,సృజనాత్మకతను విద్యార్థుల్లో పెంచడానికి ఈ రకమైన సైన్స్ ప్రదర్శనలు ఉపయోగపడ తాయని అన్నారు.సైన్స్ ప్రదర్శనను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సందర్శించి ఆనం దాన్ని వ్యక్తపరిచారు.శ్రీమతి విజయ బయాలజికల్ సైన్స్ టీచర్ మాట్లాడుతూ మానవ జీతానికి సైన్స్ చాలా దగ్గరి అనుబంధం ఉందని, సైన్స్ లేకుండా మానవ మనుగడ సాధిం చడం కష్టంగా మారుతున్నదని రాబోయే రోజులలో సైన్స్ మానవాళికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ చంద్రశేఖర రావు, శ్రీ శ్రీనివాస్,శ్రీ అశోక్ ,శ్రీమతి కవిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి భవాని, శ్రీమతి నూజాహత్ , శ్రీమతి లక్ష్మి ,సలావుద్దీన్, లక్ష్మీనారాయణ , అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడి చేసి సామాగ్రిని ధ్వంసం చేయడం హేయమైన చర్య

**హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కన్నెబోయిన తిరుపతి**




**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**ప్రజల ఆరోగ్యం కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులపై దాడి చేయడంతో పాటు సామాగ్రిని ధ్వంసం చేయడం హేయనీయమైన చర్య అని హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కన్నెబోయిన తిరుపతి అన్నారు. హైదరాబాదులోని రెండు ఆసుపత్రులలో రోగి మృతికి కారణం వైద్యులు అంటూ వారి బంధువులు ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆసుపత్రిలో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగిందని,దీనికి నిరసనగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్క డాక్టరు తన శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని, దురదూశావశాత్తు చికిత్స జరుగుతున్న సమయంలో రోగి ప్రాణాలు కాపాడలేకపోయినందుకు డాక్టర్లు శతవిధాలుగా బాధపడడం జరుగుతుందని, వారి మృతికి వైద్యులే కారణమంటూ బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై ఆసుపత్రులపై దాడి చేయడం సరైన చర్య కాదని అన్నారు.వైద్యం అందించడంలో ప్రతి ఒక్క డాక్టరు కృషి చేయడం జరుగుతుందని పొరపాటున జరిగే మరణాలవల్ల వైద్యులే కారణమంటూ దూషిస్తూ దాడులు చేయడం సరైన చర్య కాదని ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వైద్యం చేస్తున్న డాక్టర్లను కాపాడవలసిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ఈ నిరసనలో వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ సుధాకర్,డాక్టర్ రాణి,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ సురేష్ ,డాక్టర్ కిషోర్, ఆకుల శ్రీనివాస్ ,సురేష్, శరత్ ,ప్రణీత తో పాటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ అగర్వాల్‌ను సన్మానించిన ఈరవత్రి రాజశేఖర్

**ఆర్మూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలలో 19వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన దియా అగర్వాల్ గెలుపు కు ఎంతో కృషి చేసిన తన సోదరుడు విజయ అగర్వాల్ ను ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో యువత రాజకీయాలలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డిష్ రాంప్రసాద్, కొండి రామ్ చందర్, నూకల శేఖర్, టైలర్ వినోద్, జీవన్, నవీన్ మరియు ఆలీ టవర్స్ అలీ,నతన్, పవన్ జోషి, రాజశేఖర్, ప్రజ్వల్, తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి

## చల్ల హరి శంకర్



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి-28 (జనం సాక్షి )**ధర్మం పేరుతో రెండు సార్లు ఎంపీగా గెలిచి కేంద్రమంత్రి అయ్యి బండి సంజయ్ అన్ని అబద్ధాలు చెబుతూ ధర్మం తప్పుతున్నాడు అని ఎద్దేవా చేసిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్.రెబల్ గా పోటీ చేస్తే 15 ఏళ్లు సస్పెండ్ చేస్తామన్న బండి సంజయ్ ఏ ధర్మం పేరుతో రెబల్స్ ను బీజేపీ పార్టీలో చేర్చుకున్నారో జవాబు చెప్పాలిమహిళ ఓట్లతో బిజెపి 30 సీట్లు గెలిస్తే డిప్యూటీ మేయర్ గా మహిళలు పనికిరారా మహిళలకు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వకుండా ధర్మం తప్పిన బండి సంజయ్ మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలిబీజేపీ నుంచి గెలిచిన 19 మంది మహిళ కార్పొరేటర్లలో ఏ ఒక్కరు డిప్యూటీ మేయర్ కు అర్హులు లేరామాజీ మేయర్ ను సునీల్ రావును అవినీతి పరుడన్న బండి సంజయ్ డిప్యూటీ మేయర్ గా ఎలా నియమించారు. ఇది ధర్మం తప్పినట్టు కాదా.గతంలో బి.అర్.ఎస్ హయంలో 51వ డివిజన్ లో 16 లక్షలతో మంజూరైన పనిని తన ఘనతగా బండి సంజయ్ చెప్పుకోవడం సిగ్గు చేటు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కేంద్రం నుండి నిధులు తెచ్చే శక్తి ఉన్నట్టయితే వారి ఇంటి చుట్టూ వేసిన రోడ్లన్నీ కూడా మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి ఎందుకు రోడ్లు వేసినారు.అబద్ధాలు చెప్పి 30 సీట్లు బీజేపీ గెలిచిందిధర్మం తప్పిన బండి సంజయ్ ను ఆయన నమ్మే అమ్మవారు కూడా క్షమించదుకేంద్ర మంత్రిగా బండి సంజయ్ కు చిత్తశుద్ధి ఉంటే పార్టీలకతీతంగా 66 మంది కార్పొరేటర్లను సీఎం వద్దకు తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలి.నమ్మక ద్రోహానికి కేరాఫ్ అడ్రస్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు అని, అతని పట్ల బండి సంజయ్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రెస్మీట్లో మాజీ కార్పొరేటర్ అనూప్ , బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆరే రవి గౌడ్ , చేతి చంద్రశేఖర్ , బండ శ్రీకాంత్ , తొంటి రాజేందర్ , ఎడబోయిన శ్రీనివాసరెడ్డి , హనుమల్ల ఉమా శంకర్ ,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు సత్తినేని శ్రీనివాస్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: మేయర్ కోలగాని శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి-28 ( జనం సాక్షి )**హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు తీగల గుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో " పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యవరణాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని గుర్తుతెరగాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అలాగే ప్లాస్టిక్ సంచులను వాడకుండా బట్ట సంచులను వాడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులను నిర్మూలించడంలో మేయర్ గారు ముఖ్య పాత్ర పోషించాలని విన్నవించడం జరిగింది అని దానికి సానుకూలంగా స్పందించిన మేయర్ గారు తనవంతు కర్తవ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ గారిని శాల్వ మెమొంటోతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ సంస్థ సభ్యులు డాక్టర్ గుండా శ్రీనివాస్ టి.తిరుపతి ఎం. శేఖర్ , ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో"దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్



## మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి: పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, పెరుగుతున్న దోమల ఉధృతిని అరికట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో రేపటి నుండి పట్టణవ్యాప్తంగా దోమల నివారణ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల పట్టణంలోని పలు వార్డుల్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని ఫిర్యాదులు అందుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్ యొక్క ఈ కార్యక్రమ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరిగింది. పట్టణంలోని మొత్తం 49 వార్డుల్లో విడతల వారీగా రసాయనాల పిచికారి చేపట్టాలని ప్రణాళిక సిద్ధం చేశాం.వార్డు మెంబర్ల భాగస్వామ్యం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు అందరూ క్రియాశీలకంగా పాల్గొనాలని. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని గల్లీ గల్లీ తిరుగుతూ, ఎక్కడైతే నీరు నిల్వ ఉందో అక్కడ వెంటనే క్లీనింగ్ చేయించి, యాంటీ-లార్వా ఆపరేషన్లను పర్యవేక్షించాలని కోరారు.ఫాగింగ్ మరియు స్ప్రేయింగ్ దోమల గుడ్లను నిర్మూలించడానికి డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గడ్డి మందు కొట్టడం మరియు సాయంత్రం వేళల్లో ఫాగింగ్ మిషన్ల ద్వారా పొగ వేయడం వంటి పనులను ముమ్మరం చేస్తామన్నారు.ప్రజలకు విజ్ఞప్తి మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై-డే పాటించాలని చైర్‌పర్సన్ విజ్ఞప్తి చేశారు.ప్రజారోగ్యం విషయంలో మా ప్రభుత్వం మరియు మున్సిపల్ యంత్రాంగం రాజీ పడదు. వార్డు మెంబర్లందరి సహకారంతో కామారెడ్డిని దోమల రహిత పట్టణంగా మార్చడమే మా లక్ష్యం అని ఉమారాణి శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మజీద్,మహేష్, బబులు,ఆన్వార్,వేణు,జావీద్ సానిటరీ ఇన్స్పెక్టర్ నగేష్,జావన్లు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధిలో కామారెడ్డి మున్సిపాలిటీని రాష్ట్రస్థాయిలో నిలపాలి

## ముదిరాజ్ సంఘం నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**అభివృద్ధిలో కామారెడ్డి మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయిలో నిలపాలి ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యకులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించి ముదిరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు.అభివృద్ధిలో కామారెడ్డి మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయి నిలపాలని,ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యకులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ కోరారు.శనివారం ఉదయం ఛైర్పర్సన్ కార్యాలయంలో కలిసిన కామారెడ్డి జిల్లా తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,ముదిరాజ్ గారిని కలిసి ఘనంగా,సన్మానించి శుభాకాంక్షలు,తెలిపారు. ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలను ప్రజలకు ఎదురవుతున్న సవాళ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో,స్లామ్ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి,సారించి అభివృద్ధి చేయాలని కోరారు. 2026 నుంచి కామారెడ్డి లో కొత్తఒరవడిని సృష్టించడం వల్ల ప్రజల మద్దతును పొందవచ్చని డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ వివరించారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ మున్సిపాలిటీగా ఎదగడానికి ప్రతి రోజు కృషి చేయాలన్నారు. తమ మద్దతు ఎల్లవేళల ఉంటుందని వివరించారు. అధ్యయనం, పరిశోధన,అభివృద్ధి అనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకొని ప్రజలతో మమేకం కావాలని సలహా ఇవ్వడంతో ఛైర్పర్సన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్, మేవ అధ్యక్షులు పరమేశ్వర ముదిరాజ్, డాక్టర్ లింబాద్రి ముదిరాజ్, జిపిఓ ల రాష్ట్ర అధ్యక్షులు చిరంచివి ముదిరాజ్,మహేష్. ముదిరాజ్, టీచర్ స్వామి ముదిరాజ్, పరుశురామ్ ముదిరాజ్ , జిపిఓ రవి ముదిరాజ్, రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల్లో నిర్మించబడిన అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని,విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మికర్ వినయ్ కుమార్ డిమాండ్ చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం నాడు విద్యార్థి సేన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్తిమీర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములపై నిర్మించబడిన అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఆ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉండటంతో అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆ భవనంలో హాస్టల్ సదుపాయాలు ప్రారంభించి విద్యార్థులకు అండగా నిలవాలని విద్యార్థి సేన తరపున కోరుతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఉన్న బీసీ,ఎస్సీ హాస్టల్ ఇందిరానగర్ బొందలగడ్డ పక్కన ఉండి, కళాశాల నుండి దాదాపు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రతిరోజూ విద్యార్థులు ఆరు కిలోమీటర్లు నడుచుకుంటూ కాలేజీకి రావడం ఎంతో ఇబ్బందికరంగా మారిందని చెప్పారు. విద్యార్థుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే అరోరా ఇంజనీరింగ్ కళాశాల భవనంలో హాస్టల్ ప్రారంభిం చాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మరియు స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చొరవ చూపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్, సురేష్, అంజి, శ్రీకాంత్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పక్షిని కాపాడిన రైతు

**వీణవంక 28 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల శివారులో బొంగోని శంకర్ నారాయణ అనే వ్యవసాయ రైతుల పంట భూమిలోకి జాతీయ పక్షి నెమలి రావడంతో హిమ్మత్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్ కు సమాచారం అందించడంతో వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ఫారెస్ట్ ఆఫీసర్ బుర్ర లత హిమ్మత్ నగర్ గ్రామానికి చేరుకొని జాతీయ పక్షిని గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తుల సమక్షంలో అందించడం జరిగింది. వెంటనే ఫారెస్ట్ అధికారులు జాతీయ పక్షిని స్వాధీనం చేసుకొని వారి వెంట తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. సమాచారం అందించిన ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్ ను రైతును ఫారెస్ట్ అధికారులు వారిని అభినందించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ దేశంలో జంతువులు అంతరించిపోతున్న సమయంలో ఇలాంటి పక్షులను కాపాడడం చాలా సంతోషకరమైన విషయమని రాబోయే వేసవి కాలంలో ప్రతి ఒక్కరు విధిగా పక్షుల కొరకు తగిన ఏర్పాటు చేయాలని వారన్నారు.



# బోయినపల్లిలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం

### ఆటో డ్రైవర్లకు రక్షణాత్మక డ్రైవింగ్ పై సూచనలు



**బోయినపల్లి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)** రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున రూరల్ సి.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి ఎస్ ఐ రమాకాంత్ అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని బోయినపల్లి ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ (రక్షణాత్మక డ్రైవింగ్) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, అతివేగం నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషను సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ భాషిత పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే



**ఆర్మూర్,ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో శనివారం నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహిం చారు. ఫిబ్రవరి 28న జరుపుకునే నేషనల్ సైన్స్ డే సందర్భంగా భారత శాస్త్రవేత్త సి.వి రామన్ ఫోటోకి పూలమాలతో పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి ఎంత కీలకమో వివరించారు. శాస్త్ర విజ్ఞానాన్ని జీవన విధానంగా స్వీకరించాలని సూచించారు.విద్యార్థుల ఉత్సాహంతో వారు స్వయంగా తయారు చేసిన సైన్స్ మోడల్స్, ప్రయోగాలు, చార్టులు మరియు ప్రాజెక్టులు ప్రదర్శించారు.సౌర శక్తి వినియోగం,నీటి శుద్ధి విధానాలు,రోబోటిక్స్, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక విజ్ఞానం అంశాలపై మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ ఎంతో అవసరమని తెలిపారు.పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా ప్రాక్టికల్ పరిజ్ఞానం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకం. విద్యార్థులు తయారుచేసిన వివిధ శాస్త్రీయ నమూనాలను చూస్తుంటే వారు భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్,ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ రఘుపతి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును సందర్శించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ప్రైవేట్ వైద్యుల నిరసన

### ఐఎంఏ అసోసియేషన్ పిలుపు మేరకు




**ఆర్మూర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**హైదరాబాద్ లోని హస్పిటల్స్ పై అకారణంగా డాక్టర్లపై జరుగుతున్న దాడులకు నిరసనగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్మూర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్ ప్రైవేట్ వైద్యులు నిరసన చేపట్టారు. ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి ఎసిపి కార్యాలయం లో మెమోరండం అందజేశారు.ఆర్మూర్ ఐఎంఏ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ హాస్పిటల్ ఏ డాక్టరైనా అకారణంగా రోగులకు హాని కలిగించారన్నారు.ఉన్నత చదువులు చదివి, ఎంతో కష్టపడి డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్నామన్నారు.ప్రజల ప్రాణాలకు హాని కలగకుండా మంచి వైద్యం అందించేందుకే హాస్పిటల్స్ నెలకొల్పామన్నారు.బాధితులు చివరి క్షణంలో వచ్చి ప్రాణాలు కాపాడాలని,పేషెంట్ కు సరైన న్యాయం చేయాలని అనుకున్న ఫలితాలు తారుమారు కావచ్చన్నారు.రోగి బంధువులు భౌతిక దాడులకు పాల్పడతే,ఇతర రోగులకు వైద్యం అందించేందుకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.తాము చేసిన వైద్యంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చట్టపరంగా ఎదుర్కోవాలన్నారు.అనవసరంగా డాక్టర్ల వృత్తికి, సేవలకు భంగం కలిగిస్తే ఐఎంఏ అసోసియేషన్ పిలుపునిస్తే నిరసనను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వసంతకుమారి,ఎన్.రవీందర్,వెంకట్ గౌడ్,శ్రీదేవి, నందిని,ఝాన్సీ రాణి,రాజు,శ్రీనివాస్,శివరాజు, ఐఎంఏ డాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# కథలాపూర్"ఆరైవ్ అలైవ్" కార్యక్రమంలో ఎస్సై రవి కిరణ్



**కథలాపూర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి )**కథలాపూర్ మండల కేంద్రంలోని రోడ్డు ప్రమాదాల నివారణను లక్ష్యంగా తీసుకొని పోలీస్ శాఖ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కథలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలతో ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కత్తి సంవత్సరం 15000 మంది దాకా చనిపోవడం జరుగుతుంది 18 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులైన మీరు బైకు ఇవ్వద్దు మరియు 18 సంవత్సరాల తర్వాత లైసెన్స్ తీసుకున్న తర్వాత పిల్లలకు బైక్ ఇవ్వవలసిందిగా తెలియజేశారు లేనియెడలో పిల్లలు డ్రైవ్ చేసి చిన్న ప్రమాదానికి గురైన సందర్భంలో అది తల్లిదండ్రుల పైన కేసులు పెట్టడం జరుగుతుంది రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ జగిత్యాల జిల్లా లో ఎస్ పీ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" ×కంపెనీ ఫర్ సేఫ్ రోడ్స్ ఇన్ తెలంగాణ ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కథలాపూర్ మండలంలోని ఈ కార్యక్రమంలోని ఎస్ఐ రవి కిరణ్ మరియు కానిస్టేబుల్ మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఎంపిహెచ్ఎస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**సిరిసిల్లలోని ఎం పి హెచ్ ఎస్ పెద్దూరు పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. భారతీయ విజ్ఞాన శాస్త్ర దిగ్గజం సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా జరుపుకునే జాతీయ సైన్సు దినోత్సవాన్ని పెద్దూరు పాఠశాలలో వివిధ రకాల కార్యక్రమాలతో అత్యంత కోలాహలంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన సైన్స్ ముగ్గులు అత్యంత ఆకట్టుకునేలా ఉన్నాయి. చిత్రలేఖన పోటీ, ఎగ్జిబిట్ల ప్రదర్శన విద్యార్థులలో విజ్ఞాన శాస్త్ర జ్ఞానాన్ని పెంపొందించేలా, ఆలోచన రేకెత్తించేలా ఉన్నాయి. కాహూట్ ఆన్లైన్ క్విజ్ విద్యార్థులను బాగా అలరించింది. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గణిత, సైన్స్ ఉపాధ్యాయులైన తోట శ్రీనివాస్ ,జనగాం రాజమల్లు ,ఈరబోయిన రవికుమార్ , బైరవాణి శ్రీ, నాగుల వీణలను ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు.. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రమాదేవి, గుండెల్లి రవీందర్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, కదర్ల కల్పన, నందాల గడ్డి మహేష్ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## దుండ్రపల్లిలో ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ పంపిణీ



**బోయిన్ పల్లి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం దుండ్రపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పరిశీలించారు. పనులు సక్రమంగా జరుగుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకొని, కార్మికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎండకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఉపసర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో పని జరిగే రోజులలో కార్మికులకు మజ్జిగ పంపిణీ చేయడం కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా కార్మికుల సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుల గంగారెడ్డి, వార్డు సభ్యులు చిర్ర వంశీకృష్ణ, మంద వెంకటేష్ గౌడ్, ఎం.డి. యూసుఫ్, కందుల పుష్పలత, బచ్చు రమ, ముచ్చ సుమలత, జంగం వినోద తదితరులు పాల్గొన్నారు

## అంజన్న దీవెనలతో
## క్లీన్ చీట్ గా బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత



**ఎడపల్లి, ఫిబ్రవరి 28 ( జనంసాక్షి ):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కాంలో కోర్టు తీర్పు క్లీన్ చీట్ గా అందించడం అంజన్న దీవెనలతోనే సాధ్యమైందని జాగృతి నాయకులు రాచర్ల శేఖర్ రాజు స్పష్టం చేశారు. శనివారం ఆయనతో పాటు పలువురు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవితక్కకు లిక్కర్ స్కామ్ కు ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ కుట్రపూరితంగా ఆమెను ఇరికించడం జరిగిందన్నారు. అయితే ఆమె జైల్లో ఉన్నప్పుడు ఆమె విడుదల కావాలని కోరుతూ కొండగట్టు అంజన్న ఆలయంకు వెళ్లి 1116 కొబ్బరి కాయలు కొట్టడం జరిగిందని ఆ ఫలితమే నేడు కోర్టు ఆమెకు క్లీన్ చీట్ అందించడం జరిగిందన్నారు. కవితక్క మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. రాచర్ల శేఖర్ రాజుతో పాటు తెలంగాణ శంకర్, తిరుపతి రాము, రవీందర్ గౌడ్, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ చైర్పర్సన్,కౌన్సిలర్లకు నేడు సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**నేడు మేయర్, చైర్ పర్సన్ కౌన్సిలర్ల కు సన్మానం చేయనున్నట్లు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తెలిపారు.కామారెడ్డి ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 1 ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ లో పట్టణ ముదిరాజ్ సంఘ భవనంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పున్న రాజేశ్వర్, ఇతర జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు, పట్టణ ముదిరాజ్ సంఘ నాయకులు తెలిపారు. ముదిరాజ్ భవనంలో విలేకరులతో రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడారు. నిజామాబాద్ మేయర్ నూతనంగా ఎన్నుకోబడిన ఉమారాణి, కరాటే రమేష్ ముదిరాజ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికైన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లాలోని ఇతర కార్పొరేటర్, కౌన్సిలర్లకు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ఏడుగురు ముదిరాజులు కౌన్సిలర్లు గా ఎన్నికయ్యారని, నిజామాబాద్ కార్పొరేటర్, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సి పాలిటీలకు చెందిన ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్ల కు సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి మున్సిపాలిటీల చరిత్రలో గతంలో ఎన్నడు ముదిరాజులు మేయర్,చైర్ పర్సన్ గా ఎన్నిక కాలేదని ఈసారి మున్సిపల్ ఎన్నికలలో పట్టణవాసులు ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు అవకాశం ఇచ్చారని, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముదిరాజులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన సభను విజయవంతం చేయాలని పున్న రాజేశ్వర్ ఇతర నాయకులు కోరారు. కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు భూపాల్ విజయానంద్, నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు కాళ్ల రాజమణి గణేష్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, పిట్ల వేణుగోపాల్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాళ్ల గంగరాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు దాదే మల్లేష్, చింతల రమేష్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశా లలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**గోదావరిఖని, జనంసాక్షి:**భారతదేశంలో విజ్ఞాన రంగంలో మైలురాయిగా నిలిచిన రామన్ ప్రభావం ఆవిష్కరణను స్మరించుకుంటూ, జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిష్కరణకు గాను భారతదేశానికి తొలి నోబెల్ బహుమతి సాధించిన సివి రామన్ ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు .జాతీయ విజ్ఞాన దినోత్సవం?2026 యొక్క థీమ్“విజ్ఞాన రంగంలో మహిళలు: వికసిత్ భారత్‌కు ప్రేరణ”అనే అంశం, విజ్ఞాన సాంకేతిక రంగాల్లో మహిళల కీలక పాత్రను మరియు అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో వారి సహకారాన్ని హైలైట్ చేస్తుంది అని ఈ కార్యక్రమ సమావేశంకు ముఖ్య అతిథి లను డాక్టర్ ఉ. శారద వేదిక మీదికి ఆహ్వానించారు. అనంతరం ముఖ్య అతిథులు. ప్రొఫెసర్ .వీరబ్రమ్మ కిషన్ – జోనల్ కోఆర్డినేటర్, టీఎస్ అండ్ ప్రొఫెసర్ గార్లపాటి అచ్చయ్య, ముఖ్య ఉపన్యాసంతో కొనసాగింది. వారు పరిశోధన సంస్కృతి, శాస్త్రీయ ఆవిష్కరణలు మరియు విజ్ఞాన రంగంలో సమానభాగస్వామ్య ప్రాధాన్యతపై విద్యార్థులను ప్రోత్సహించేలా పి పి టి ప్రదర్శించారు.వేడుకలో భాగంగా ఉపన్యాసాలు,పేపర్ ప్రజెంటేషన్లు, మోడల్ ప్రదర్శనలు, పోస్టర్ ప్రజెంటేషన్లు, వైజ్ఞానిక ప్రదర్శనలు,క్విజ్ పోటీలు, నిర్వహించబడినవి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబాశివరావు, అధ్యక్ష ప్రసంగంలో విజ్ఞాన పరిశోధనల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భ ంగా వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. అనంతరం ధన్యవాదాల సభలో పి సవిత అతిథులు, అధ్యాపకులు, నిర్వాహకులు మరియు విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ. కార్యక్రమం లో డాక్టర్ నరేష్, సమత, ఉషారాణి,నరేష్, రామకృష్ణ, కిరణ్, అజయ్ కుమార్, ఆంజనేయులు ఛ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొ న్నారు.

## నాగారంలో పౌర హక్కుల దినం



మంథని, ( జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా నాగారం గ్రామం లో శనివారం అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వాసంతి, ఎంపీడీవో ప్రియాంక లు మాట్లాడుతూ.. అంటరానితనం అమానుషమని.. సమాజంలో అందరూ సమానమేనని పిలుపునిచ్చారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, గిర్దావరి స్రవంతి, ఉప సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కార్యదర్శి రామ్మోహన్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవ సంబరాలు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ లో కలిపి 400 ప్రాజెక్ట్స్ చేశారు. ఈ యొక్క సైన్స్ ఫెయిర్ కు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి,ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,ఉప సర్పంచ్ విజయ్, వార్డు మెంబర్లు హాజరు అయ్యారు.ఎం ఈ ఓ, సర్పంచ్ మరియు సెస్ డైరెక్టర్ విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ గురించి ప్రశంసించారు . ఈ కార్యక్రమం లో కరెస్పాండెంట్ నరేష్, హెడమాస్టర్ మంజుల,అపర్ణ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సైన్స్‌పై శక్తిసామర్థ్యాలు పెంపొందించుకోవాలి

**○పాఠశాల హెచ్‌ఎం సుధారాణి**

**○బచ్‌పన్‌లో సైన్స్ దినోత్సవ వేడుకలు**

**యైటింక్లయిన్ కాలని ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**
సైన్స్ అండ్ టెక్నాలజీ పై శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవాలని పాఠశాల హెచ్‌ఎం సుధారాణి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం పాఠశాల ఆవరణలో చిన్నారులు వివిధ సైన్స్ పరికరాలను తయారు చేసి విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును ముందుగా హెచ్‌ఎం ప్రారంభించి మాట్లాడారు. చిన్ననాటి నుండే విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా సైన్స్, సాంకేతికత, సమాజాల మధ్య గల అవినాభావ సంబంధాల గురించి సంక్లిష్టంగా ఆలోచించగలగాలన్నారు. అంతేకాకుండా శాస్త్ర-సాంకేతిక రంగాల్లో మరిన్ని పరిశోధనలను ప్రోత్సహిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతోపాటు, మానవీయ విలువలను కూడా విద్యార్థుల్లో పెంపొందించే విద్యా విదానం చాలా అవసరమన్నారు. సీవీ రామన్ భారతీయునిగా తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్‌ను దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారన్నారు. అందుకే సైన్స్ విభాగంలో తొలి నోబెల్‌ను భారతదేశానికి చెందిన సీవీ రామన్ అందుకున్నారని, అందుకే ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలతో ఘనంగా వేడుకలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమాబేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతశ్రీ, హారిక, అనూష, మాధవి, సంధ్య, పిఈటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం

వేములవాడ (జనంసాక్షి): వేములవాడ పట్టణంలో ప్రపంచ టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. లేడీస్ టైలర్



అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు సింగర్ శ్రీను మాట్లాడుతూ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా దేశంలో 1819 జన్మించిన విలియమ్స్ అతి చిన్న వయసులోనే 1845 కుట్టు మిషన్ రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితమిచ్చాడు, ఈ వృత్తి పైన ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నామన్నరూ. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్, అధ్యక్షులు సింగర్ శ్రీను, క్యాషియర్ పాషా ,ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, ప్రచార కార్యదర్శి సతీష్, యూనియన్ సభ్యులు గణేష్, భాగ్యశ్రీ, మానస, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకోవాలి

పెంపొందించుకోవాలని సూచించారు. సైన్స్ అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా, దైనందిన జీవితంలో సమస్యలకు పరిష్కారాలు కనుగొనే సాధనమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యార్థులకు డైట్ చార్జీలో కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను వారి వద్ద ఉంచుకొని విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరిపడా టీచర్ల నియామకాన్ని ముఖ్యమంత్రి డీఎస్సీ ద్వారా నియమించారని తెలిపారు. 200 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.విద్య కమిషన్ చైర్మన్ మూడు రోజుల క్రితం దేశంలో వివిధ రాష్ట్రాల్లో పర్యటించి విద్యా విధానంలో మార్పులకు పలువురు సూచనలు తీసుకొని ఒక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**✧ఏరియా జీఎం బండి వెంకటయ్య ✧అట్టహాసంగా సింగరేణి పాఠశాల వార్షికోత్సవం**





**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య సూచించారు. శుక్రవారం రాత్రి సెక్టార్-3 సింగరేణి పాఠశాల 49వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ / ఎజీఎం (ప) పీ. అరవిందరావు కలిసి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే కోరుకున్న లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని నేరవేర్చినప్పుడే మంచి జీవితం, భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. గతంలో ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగారని అన్నారు. వరుస ఫలితాలతో హ్యాట్రిక్ సాధించడంతో సింగరేణిలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులతో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సంస్థకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. విద్యార్థులు విద్యతోపాటు స్కౌట్, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. పాఠశాలలో సీబీఎస్ఈ తరగతులను ప్రవేశపెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది వేశామన్నారు. ఆనంతరం విద్యార్థులు వివిధ క్రీడా, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన వారికి ుబహుమతులు అందజేశారు. ఆనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురని ఎంతోగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు బండి వనజా, సీనియర్ సివిల్ జడ్జీ భవానీ, డాక్టర్ అభిలాష్, పాఠశాల హెచ్‌ఎం సుందర్‌రావు, ఏరియా సేఫ్టి అధికారి సంతోష్ కుమార్, ఏజీఎం చంద్రశేఖర్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేములవాడ పీఎంశ్రీ పాఠశాల సందర్శన

**విద్యార్థుల ప్రతిభను అభినందించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్**

**వేములవాడ, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**
వేములవాడ పట్టణంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం పీఎంశ్రీ నోడల్ అధికారి, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ ప్రవీర్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీఎంశ్రీ పథకం కింద అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఆయన ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా, అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన స్కౌట్స్ అండ్ గైడ్స్, కరాటే, యోగా ప్రదర్శనలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో రాణించేలా తగిన ప్రోత్సాహం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్ రావు, సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ విక్రమ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ దబ్బెడ హన్మండ్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, రాజు, కోటేశ్వర్, సలాం, బాలకిషన్, హమీద్, జ్యోతి, శిరోమణి, శ్రీలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి విరాళం

**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**
కమాన్ పూర్ మండలం పెంచికల్పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ట లో భాగంగా పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన రేకుంట్ల లవన్ శనివారం 5016/ఐదువేల పదహారు రూపాయలు విరాళం అందజేశారు. లవన్ తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్,సంఘ సభ్యులు రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ,ఆలాగే ప్రతిష్టకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకనపల్లి సుధాకర్, పడాల సుధాకర్, కమ్మటి సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ సిఫార్సులు వెంటనే అమలు చేయాలి

**○ డిటియు జిల్లా కన్వీనర్ సంపతి రమేష్**



**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలో ధర్మ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విద్యా విధాన పత్రం 2026 పై స్పందించారు. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీర్ సంపతి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివించే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు గౌరవప్రదమైన పాఠశాల విద్య కావాలని కోరుకుంటున్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేమి, ఉపాధ్యాయుల కొరత, ప్రభుత్వ విధానపరమైన చర్యలతో ప్రభుత్వ బడుల పరిస్థితులు అగమ్య గోచరంగా మారాయి. ఈ క్రమంలో పాఠశాల విద్యను బలోపేతం చేసే క్రమంలో విద్య కమిషన్ సిఫార్సులు ఆహ్వానించదగినవి ,ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయి అన్నారు. వీటిని తక్షణమే అమలు చేయాలి కాలయాపన చేస్తే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది అన్నారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య చాలా తగ్గిపోయిందన్నారు. అనంతరం డిటియు జిల్లా కో కన్వీనర్ మల్యాల రామస్వామి మాట్లాడుతూ ఆ విద్యా కమిషన్ సిఫార్సులో ఉపాధ్యాయులకు సంబంధించిన సిఫార్సులు వారి మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయి. ఇది విద్యా వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. కావున ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ శిక్షణ కార్యక్రమాలను రూపొందించి ఉపాధ్యాయుల సామర్థ్యాలను మెరుగుపరచాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలి. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి తగ్గించాలి. అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్ గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీ-2 ఏరియాలో నూరు శాతం బొగ్గు ఉత్పత్తి

### జీఎం బండి వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఫిబ్రవరి నెలలో 10లక్షల 27వేల 7వందల టన్నుల లక్ష్యానికిగాను 10లక్షల 27వేల 7వందలు బొగ్గును వెలికి తీసి 100శాతం సాధించినట్లు ఏరియా జీఎం బండి వెంకటయ్య తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరేన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్పత్తి వివరాలను తెలిపారు. ఓసీపీ-3 ప్రాజెక్టులో 10లక్షల టన్నులకుగాను 10లక్షల, వకీలుపల్లి గనిలో 20వేల 7వందల టన్నులకుగాను 27వేల టన్నుల బొగ్గును సాధించినట్లు తెలిపారు. ఈ వార్షిక సంవత్సరం లక్ష్యానికి మరో నెల రోజులు గడువు ఉండగానే డివిజన్ వార్షిక లక్ష్యం సాధించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కోల్‌కారిడార్ రోడ్డు మరమ్మత్తులకు టెండరు పిలువడం జరిగిందని, వేసవిలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే వేసవిలో నీటి సరఫరాలో ఏలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏజీఎం (ప) పీ. అరవింద్‌రావు, డీజీఎం (ఎ) వెంకటరాంరెడ్డి, పీఓలు ఉదయహరిజన్, నేహ్రు, సివిల్ డీజీఎం బలరాజు, ఎస్టేట్ అధికారి జే. సునిత, డీవైపీఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 40వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు, భానుచార్యులు ఆధ్వర్వంలో ఉదయం సహస్రనామార్చన, ధ్వజారోహణం తదితర పూజలు నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ఆర్జీ-2 ఎస్ఓటుజీఎం మాలోత్‌రాముడు దంపతులు, ఇతర అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణం ఆనంతరం స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాధాకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి



**హుజురాబాద్, ఫిబ్రవరి 28 ( జనంసాక్షి):** రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఎన్నికల కోడ్ ముగిసి 25 రోజులు దాటుతున్నా.. క్యాబినెట్ సమావేశంలోనూ ఆ ప్రస్తావన లేదని తెలిపారు. "రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదన్నారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15,000 రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డికి.. మూసీ సుందరీకరణకు, ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు రూ.వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?" అని ప్రశ్నించారు. ఇకనైనా రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సంగెం ఐలయ్య, నాయకులు దయాకర్ రెడ్డి తదితరులున్నారు.

## పెద్దపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్స

**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** రోడ్డు ప్రమదాల నివారణ కొరకు డీజీపీ ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన (అరివ్ అలైవ్ పేస్ -11 ప్రోగ్రాం లో భాగంగా శనివారం పెద్దకల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతకై విద్యార్థులకు పెద్దపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లిఏసిపి జి. కృష్ణ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలను, వాటి ఆవష్యకతను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ కె ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ లక్ష్మణ్ రావు, నరేష్, కళాశాల ప్రిన్స్ పల్ లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.





## మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన శ్రీరామ హాస్పటల్ యజమాన్యం

**హుజూరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసినిని సూపర్ బజార్ రోడ్డులోని శ్రీరామ హాస్పటల్ యజమాన్యం సన్మానించి అభినందనలు తెలిపారు. శనివారం శ్రీరామ హాస్పటల్ ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని డాక్టర్ శ్రీకర్ మోడెపు, నిర్వాహకులు నంభి భరణికుమార్, ముప్కె శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారిగా హుజూరాబాద్ మున్సిపల్ 30వ వార్డు కౌన్సిలర్ గా, చైర్ పర్సన్ గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. హుజూరాబాద్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ... హాస్పటల్ కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పటల్ యజమాన్యానికి సూచించారు.

## కానిస్టేబుల్ కు గాయపరిచి చంపడానికి ప్రయత్నించిన వ్యక్తి అరెస్టు



**వీణవంక ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** వీణవంక మండలం లోని చల్లూరు గ్రామం లో ఇదే నెల 25-02-2026 రోజున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నటువంటి శివరాత్రి మహేష్ ను తన విధులోభాగంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఆపి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ ఇసుక రవాణాకు సంబంధించి పర్మిషన్, అనుమతి పత్రాలు చూపించమని అడగగా,పత్రాలు చూపించకుండా విధుల్లో ఉన్న సిబ్బంది పైకి ట్రాక్టర్ ని మీదికి తీసుకువెళ్లి కానిస్టేబుల్ ని గాయపరిచి చంపడానికి ప్రయత్నించి పరారిలోఉన్న శివరాత్రి మహేష్ ను శనివారం చల్లూరు లో అరెస్ట్ చేసి హుజురాబాద్ కోర్టులో మేజిస్ట్రేట్ ముందు ప్రవేశ పెట్టగా 14 రోజుల రిమాండు విధించినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. మండలంలోఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసిన,పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం,దాడులు చేయడం లాంటివి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతం,ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి.కల్పన



**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఆంగ్ల భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (4748) మంది హాజరు కావాల్సి ఉండగా, (4668)మంది హాజరు కాగా,(80) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 98 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు





**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విచ్చేసి సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి సైన్స్ ఎక్స్పోను ఘనంగా ప్రారంభించడం జరిగింది. సైన్స్ ఎక్స్పోలో భాగంగా డిఎన్ఏ ఎక్స్ట్రాక్షన్,బ్లడ్ గ్రూప్ టెస్ట్, లంగ్స్ మోడల్, ప్యూరిఫికేషన్ ఆఫ్ ఎయిర్, వాటర్ సైకిల్, ఫోటో సింథసిస్ 29 రకాలైన విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజున విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటారని, 1930 లో భౌతిక శాస్త్రంలో ఆసియా ఖండంలో నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి వ్యక్తి అని అది మన భారతీయుడు కావడం మనకు గర్వకారణం అని తెలియజేశారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు మరియు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను తిలకించారు. అనంతరం బహుమతులు ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోయిన్ పేట్ కౌన్సిలర్ శ్రీలత ని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ( జనంసాక్షి) :

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బోయిన్ పేట 6వ వార్డ్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద పోటీచేసి పెద్దపల్లి జిల్లా లోనే రికార్డ్ మెజారిటీతో గెలుపొందిన పోతరవేని శ్రీలత(క్రాంతిని మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బోయిన్ పేట్ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రభుత్వం తరుపున సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.





## యువతకు వికసిత్ భారత్ ఉపన్యాస పోటీలు కామారెడ్డి జిల్లాస్థాయిలో మార్చ్ 5న నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి)

ఆన్లైన్లో మార్చ్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉన్నట్లు ప్రతినిధులు తెలిపారు. వికసిత భారత్ యూత్ పార్లమెంట్-2026 కార్యక్రమంలో మార్చ్ 5న సౌత్ క్యాంపస్ తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో యువతకు కామారెడ్డి జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటి డైరెక్టర్ శైలి బెల్లాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య, ఆర్కే సీఈఓ జైపాల్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలో ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించనున్న ఈ పోటీల్లో యువత జాతీయ అంశాలపై చర్చల్లో పాల్గొని వికసిత భారత్ -2047 లక్ష్య సాధనకు తమ ఆలోచనలు పంచుకుంటారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పౌర అవగా హన, విధాన చర్చల పట్ల ఆసక్తిని పెంపొందిం చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ లెస్సన్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ అనే అంశాన్ని ఎంచుకున్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణలు, ప్రజాస్వామ్యం బలోపేతం లో యువత పాత్రపై విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి ఇది అవకాశం కల్పిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య తెలిపారు. ఈ పోటీలు మూడు దశల్లో ఉంటాయని తెలిపారు. జిల్లా స్థాయి: ఎంపిక చేసిన నోడల్ జిల్లాలు సంస్థల్లో నిర్వహించబడుతుంది. ఇందులో ఉత్తమ ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థా యికి ఎంపిక అవుతారు. రాష్ట్ర స్థాయి జిల్లాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. జాతీయ స్థాయి: రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులతో తుది దశ ఢిల్లీలో జాతీయ స్థాయి పోటీలు జరుగుతాయి. దరఖాస్తు విధానం, అర్హతలు 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థులు పోటీలకు అర్హులు. విద్యార్థులు ప్రసంగం తెలుగు/ఇంగ్లీష్/ హిందీ భాషల్లో చేయవచ్చు. ఆసక్తి గల జిల్లా విద్యార్థులు మార్చ్ 2 లోపు ఆన్లైన్లో 3 నిమిషాల ప్రసంగం చేయాలన్నారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన పోస్టర్ ను నేడు తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి, ప్రొఫ్రైటర్ కనకయ్య, డాక్టర్ రాజేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తాం..

- ఎన్.ఆర్.జి.ఎస్ నిధుల మంజూరులో బిఆర్ఎస్ సర్పంచ్ లపై వివక్ష...
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు..



చిగురుమామిడి ఫిబ్రవరి 28(జనంసాక్షి): బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్ ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజల ఓట్లతో గెలిచి మంత్రి అయి,ఆరు గ్యారంటీల పేరుతో అబద్దాలతో గద్దెనెక్కి ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పుడు మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే నిధులు మంజూరు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందులో పీచుపల్లి,చిన్న ముల్కనూర్, రామంచ, గునుకులపల్లి, గాగిరెడ్డిపల్లి,చిగురుమామిడి మండల కేంద్రం లాంటి గ్రామాలకు నిధులను, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రొసీడింగ్ కూడా పంపకపోవడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలుగా పరిపాలించిన మాజీఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు అన్ని గ్రామాలకు ఏ పార్టీ సర్పంచ్ అయినను మండల కేంద్రంలోని 17గ్రామాల ప్రజలందరినీ గుండెలో పెట్టుకొని పరిపాలన కొనసాగించారన్నారు. ఏ రోజు కూడా ఇలాంటి వివక్ష చూపలేదని,అబద్దాలతో గద్దెనెక్కి రెండున్నర సంవత్సరాలకే ఇలాంటి వివక్ష చూపుతున్న ప్రభుత్వాన్నికి రాబోయే రోజుల్లో మండలంలోని ప్రజలందరూ తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోనిఅన్ని గ్రామాలకు ఎన్ఆర్జిఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీమండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి,పార్టీ మండల ఉపాధ్యక్షులు మాజీసర్పంచ్ సన్నీల్ల వెంకటేశం,గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్,కాలువల సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు మహంకాళి కొమురయ్య, కాశబోయిన రాజుయాదవ్,మాజీఉపసర్పంచ్ పెండ్యాల సదానందం,దొనపాటి కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పిఎఫ్ ద్వారా బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలు

### సీఎంపిఎఫ్ఓ కొత్తకాపు లక్ష్మారెడ్డి



గోదావరిఖని, జనంసాక్షి : కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ( సీఎం పిఎఫ్ ఓ). ద్వారా బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలు కొత్త కాపు లక్ష్మారెడ్డి సీఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు వెల్లడించారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనర్ గా పనిచేస్తున్న శ్రీహరి పచౌరి పదవి విరమణ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, మార్కండేయ కాలనీలో ముఖ్యఅతిథిగా కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సీఎం పిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు× పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని, ఆన్ లైన్ పద్ధతి ద్వారా బొగ్గు గని కార్మికుల భవిష్యనిధిని ఆన్ లైన్ లో చూసుకునే విధంగా సీఎం ట్రస్టీ బోర్డులో కీలక నిర్ణయం తీసుకొని దేశ వ్యాప్తంగా అమలు చేయడానికి ఆదేశాలు జారీ చేయించామని పారదర్శకంగా అవినీతికి తావు లేకుండా ప్రతి పైసా లెక్కలతో సహా కుటుంబ సభ్యులు చూసుకునే విధంగా భవిష్యత్తు ప్రణాళిక చేసుకునే ఆలోచన విధానమును కల్పించామని భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ పరిశ్రమ ప్రగతి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపినారు. పదవి విరమణ పొందిన కార్మికులకు పెన్షన్ పొందేందుకు ప్రతినెల క్రమం తప్పకుండా సరైన సమయంలో పెన్షన్ అందే విధంగా కృషి చేశామని తెలిపి నారు. పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కొరకు మరింత మెరుగైన సేవలు కోసం పెన్షనర్స్ ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేయ దానికి త్వరలో జరిగే సమావేశంలో చర్చించి కృషి చేస్తామని తెలిపారు. శ్రీహరి పచౌరి రీజనల్ కమిషనర్ విధి నిర్వహణలో అందిం చిన సేవలను కొనియాడుతూ సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో ఘనంగా సన్మానించి అతని సేవలను కొనియా డినారు. సమావేశంలో పాల్గొన్న సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పులి రాజారెడ్డి, మంద రమాకాంత్, వీరమనేని రవీందర్ రావు, విజయగిరి వెంకటేశ్వర్లు, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, కారంపూడి శ్రీనివాసరాజు కేంద్ర ఉపాధ్యక్షులు,మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి, కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, వడ్డేపల్లి కుమారస్వామి,అరుకాల ప్రసాద్, నాతాడి శ్రీధర్ రెడ్డి,డొనికెల రమేష్, గట్టు శ్రీనివాస్, రౌతు రమేష్, గుర్రం ప్రదీప్ కుమార్, గంటి నర్సింలు,మేడ రామ్మూర్తి, ఎల్లావుల కోటయ్య, పల్లె శ్రీనివాస్, తాళ్ల లక్ష్మయ్య, పెంచాల వెంకటస్వామి,తుమ్మ గట్టయ్య, చెన్న సతీష్, పల్లె రవి,నాగు అనిల్ సాగర్.సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి పొన్నమనేని వేణుగోపాలరావు, దాసరి శ్రీనివాస్ రీజియన్ ఉపాధ్యక్షులు, చెన్నూరి రమేష్ రీజన్ కార్యదర్శి, బండారి శ్యాంసుందర్, సాయి కుమార్, వంశీకృష్ణ, యాదవ్, మహిళా ప్రతినిధులు రాజీ, రజిత,లక్ష్మి, సురేఖ, మమత,ఈర్ల కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ఎడపల్లి, ఫిబ్రవరి 28 ( జనంసాక్షి ) : సీవీ రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు జరుపుకొనే నేషనల్ సైన్స్ డే సందర్భంగా శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయోగ పరికరాల ప్రదర్శన, పిల్లలచే సైన్స్ ప్రయోగాల నిర్వహణ, సైన్స్ క్విజ్, వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. పిల్లలలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్రం ఎంతో దోహదపడుతుందని పిల్లలు చేసే అన్వేషణ సమాజంలోని మానవాళికి ఉపయోగపడే విధంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ప్రశాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్, లచ్చారాం, సురేష్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

## సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్



**కరీంనగర్ టౌన్ , ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తరించినట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి .గంగాధర్ తెలిపారు.సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతికతను అనుసంధానం చేసి, అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1912 అని వెల్లడించారు.కొత్తగా వచ్చే ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై 1912 ముంద్రించి ఉంటుందని చెప్పారు . ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్లు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, బిల్లుల్లో ఉన్న హెచ్చుతగ్గులు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, కొత్త సర్వీసుల మంజూరు, పేరు మార్పు, కేటగిరీ మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల పరిష్కారానికి వినియోగదారులు 1912ను సంప్రదించి సేవలు పొందవచ్చని సూచించారు. వినియోగదారుడు 1912కు ఫోన్ చేసిన వెంటనే ఫిర్యాదు నమోదు చేయబడుతుంది. నమోదు వివరాలు సంబంధిత అధికారికి తక్షణమే పంపబడతాయి. అదే సమయంలో ఫిర్యాదు దారునికి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని అందజేస్తారు. సంబంధిత అధికారి ఫిర్యాదును పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. 1912పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నతస్థాయి అధికారులు నిరంతరం సమీక్షిస్తారని పేర్కొన్నారు.నిరంతర సమీక్షల ద్వారా ఫిర్యాదుల త్వరిత పరిష్కారం సాధ్యమవుతుందని, వినియోగదారుల అభిప్రాయాలను కూడా సేకరిస్తూ సేవల మెరుగుదలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912 ఎంతో దోహదపడుతుందని వివరించారు.

# విద్యార్థి నైపుణ్యమే వికసిత్ భారత్ లక్ష్యం



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) కరీంనగర్ , కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ”50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి-నేర్చుకోవలసిన పాఠాలు” అంశంపై వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూభారతదేశ బృహత్తర సంకల్పమైన వికసిత్ భారత్ 2047 ద్వారా భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందడంలో యువత అత్యంత కీలక పాత్ర వహిస్తుందనిఉద్ఘాటించారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని ,అతి త్వరలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని దీనికి పాలకులు, ఉత్పత్తిదారులు, పారిశ్రామికవేత్తలు ,యువత ,ప్రజలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉపన్యాస పోటీలు విద్యార్థులలోని భావ ప్రకటన, భాషా నైపుణ్యం, ప్రతిభను వెలికి తీస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి నైపుణ్యమే వికసిత్ భారత్ లక్ష్యమని దానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక యువతను కలిగి ఉన్న దేశమని ఇది దేశాభివృద్ధికి ఒక వరం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి 250 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు కళాశాలలో విజేతలైన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో ,అక్కడ గెలిచినవారు జాతీయస్థాయిలో పార్లమెంటులో ప్రసంగిస్తారు. ఎన్.వై కే జిల్లా యూత్ అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భారతదేశ ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా బహుమతిని అందుకొని కళాశాల కీర్తి ప్రతిష్టలు ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ ఎం సత్య ప్రకాష్, సోమ నరసయ్య, డాక్టర్ జి పురుషోత్తం, డాక్టర్ విజయ్ కుమార్, సంతోష్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నితిన్ పాఠక్ ,టి. రాజయ్య , టిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి,వికసిత్ భారత్ నోడల్ జిల్లా అధికారి ఎలిజబెత్ రాణి, పరీక్షల నియంత్రణాధికారి టి. శ్రీనివాస్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హర్ జ్యోత్ కౌర్,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాసరెడ్డి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపల్లి అర్జున్ , డాక్టర్ పడాల తిరుపతి , గుర్రం రాజేందర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .




# మల్లాపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

**మల్లాపూర్ ఫిబ్రవరి28 (జనం సాక్షి):** మండల మండల దళితవాడలలో శనివారం రోజున మల్లాపూర్ గ్రామములో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అశోక్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన మరియు కుల విపక్ష లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన సూచించారు. అంటరానితనం ఎవరైనా వ్యతిరేకించినట్టయితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో అధికారులు ఎస్ సి వెల్ఫేర్ ఆఫీసర్ శరత్ మండల గిర్ధవర్, అశోక్ ఢ జూనియర్ అసిస్టెంట్ కైలాష్ మరియు సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, అంబేద్కర్ సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.



# ఎం.పి.పి.ఎస్ నెహ్రూనగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి) జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,నెహ్రూనగర్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, ఉపాధ్యాయులు సర్ సి.వి రామన్ గొప్పతనాన్ని, రామన్ ఎఫెక్ట్ గురించి వివరించడం జరిగింది.తర్వాత విద్యార్థులు తయారు చేసిన 40 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించి, వాటి గురించి ఎంతో ఉత్సాహంగా వివరించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.నందిని, రజిత, లావణ్య, వేదప్రకాష్ జోషి, చందన, కరుణ తదితరులు పాల్గొన్నారు.



# నీటి పారుదల శాఖ డి ఈ కి వినతి పత్రాన్ని అందించిన పోతుగల్ రైతులు

**ముస్తాబాద్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ సర్పంచి పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ అద్వర్యంలో గ్రామ రైతులతో నీటిపారుదల శాఖ డి ఈ,అధికారి వినతి పత్రం ద్వారా వివరించారు. ముస్తాబాద్ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ ఆగు ద్వారా పోతుగల్ సేవలల్ తండా రైతులకు నీటిని విడుదల చేస్తే పొలాలు ఎండిపోకుండా ఉంటాయని అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గీత శంకర్, బాలయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ అర్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28 జనంసాక్షి:** కరీంనగర్, జ్యోతి నగర్ లో ప్రైమ్ స్కూల్ లో ఈరోజు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో 6 వ తరగతి రావుల వర్ణిక , శ్రీరామోజు ఆద్యశ్రీ, కవ్వల హన్విత, 8 వ తరగతి రావుల అభయ్ శ్రీకర్ , సాన్విత్ దూస, ఓరుగంటి శ్రీరామ్, నితిశ్ వంగల,దేశబోయిన హయగ్రీవ్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథనిలో శనివారం పలు కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి కాంగ్రెస్ యువ నాయకులు ఇనగంటి రామారావు, ఫీట్ల గోపాల్, అంబీరు శ్రీనివాస్, సూర అంజి తదితరులు శాలువా కప్పి స్వాగతం పలికారు.

# పిల్లల్లో పరిశోధనాభిలాష పెంపొందించాలి

## ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ..



**జనం సాక్షి రాయికల్:** పిల్లల్లో పరిశీలనా శక్తి పరిశోధ నాభిలాష పెంపొందించాలని పాఠశాల సముదాయం ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ అన్నారు.జాతీయసైన్స్ దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని వాగ్దేవి విద్యాలయంలో శనివారం విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు పరికరాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జీవవైవిధ్యం వంటి అంశాల పై అభిరుచిని కలిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సైన్స్ ప్రదర్శన లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది.



## వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం వేడుకలు

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**

పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, జరిగింది. అంతకుముందు యాగశాల ప్రవేశం చేశారు, శ్రీ వాసవి మాత దేవాలయం లో స్వామి వారి ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణ లో తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పలు రకాల ప్రసాదాలు స్వామివారికి సమర్పించారు.అర్చకులు సౌమిత్రి శ్రావణ్ కుమార్, వేణుమాధవ్ తో,పాటు పలువురు అర్చకులు కళ్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు.ఆలయ చైర్మన్ పల్ల మురళీధర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగాయి.

## శ్రీ వేణుగోపాలస్వామి, సాంబశివ దేవాలయం కు ఏసీల బహుకరణ

### లక్ష్మీ భాస్కర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**



సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీ సాంబశివ దేవాలయం లో శివపార్వతుల కళ్యాణోత్సవం వేడుకలను పురస్కరించుకొని రెండు దేవాలయాల్లో ఎయిర్ కండిషన్ లు (ఏ సి) లు బహుకరణ చేయడం జరిగింది.కొమురవెల్లి అనసూర్య విట్టల్ జ్ఞాపకార్థం వారి కుమారుడు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు లక్ష్మి భాస్కర్, కొమురవెల్లి అక్షిత, హరీష్ , అభిలాష్ ( యు ఎస్ ఏ ) , అఖిల భక్తి భావం తో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి, శ్రీ సాంబశివ దేవాలయ లకు వేర్వేరుగా రెండు ఏసీలను బహుకరించారు. వారి దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. సమాజ సేవలో ధార్మిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండే వీరి కుటుంబానికి శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ సాంబశివ దేవుడి ఆశీస్సులతోపాటు ఆ ముక్కోటి దేవుళ్ళ ఆశీస్సులు చేకూరాలని అర్చకులు సౌమిత్రి శ్రావణ్ కుమార్,పారువెల్ల రమేష్ శర్మలు ఆశీర్వదించారు.

## తహసిల్దార్ బసీరుద్దీన్ మున్సిపల్ కమిషనర్ రమేష్ లను మర్యాదపూర్వకంగా కలిసిన భాకం సాయికిరణ్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**



ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు కౌన్సిలర్గా విజయం సాధించిన భాకం సాయికిరణ్ శనివారం తహసిల్దార్ బసిరుద్దీన్ ను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో న్యాతరిదేవేందర్, ఆరేపల్లి హేమన్ రాజ్, మామిడిపల్లి శ్రీకాంత్, ఆరేపల్లి సు హన్ రాజ్, కొంద్ర ప్రణయ్,ఆరేపల్లి ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.





## ట్రినిటీ పాఠశాలలో సైన్స్ డే

పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :

పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో శనివారం ట్రినిటీ పాఠశాలలో నిర్వహించిన నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గద్దల రాజశేఖర్. ఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లి పల్లవి స్కూల్(సీబీఎస్ఈ) లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**

నిమ్మనపల్లి లోని పల్లవి స్కూల్ (సీబీఎస్ఈ) లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంతో వైభవంగా మరియు ఉత్సాహభరితంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమంతు (డి సీ ఇ బి )కార్యదర్శి మరియు జిల్లా సైన్స్ అధికారి), శ్రీధర్ (కాకతీయ స్కూల్ కారస్పాండెంట్), మరియు వెంకటేశ్వర్ (మాస్టర్ సిద్ధార్థ స్కూల్ కారస్పాండెంట్) పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మొత్తం 167 శాస్త్రీయ ప్రాజెక్టులు ప్రదర్శించబడినవి. విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలో భాగంగా వివిధ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్య అతిథులు ప్రతి ప్రాజెక్టును ఆసక్తిగా పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. వారి ప్రోత్సాహకరమైన మాటలు విద్యార్థులకు మరింత స్ఫూర్తిని అందించాయి.అదేవిధంగా, తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ ప్రాజెక్టులను సందర్శించి, వారి ప్రతిభను మెచ్చుకున్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని అందించింది.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది.

## స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**

స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.విశ్వం హెడ్ టెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సెల్ఫీ బి పోటీలలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదివారం నిజాంబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఏం సంచిత్ మూడవ తరగతి, వి తనీష్ రావు ఐదవ తరగతి, ఎం సాహితీ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు మరింత ప్రతిభ చూపాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## పెద్దపల్లి వాసవి స్కూల్ లోర్ ఘనంగా "టాలీవుడ్ డే"

**పెద్దపల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**

పెద్దపల్లి పట్టణంలోని వాసవి స్కూల్లో విద్యార్థులలో నటన నైపుణ్యాలను పెంపొందించేందుకు "టాలీవుడ్ డే" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ పాత్రలలో నటించి తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల సహజ నటన, సంభాషణా శైలి మరియు భావ వ్యక్తీకరణ అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నటన, నాట్యం పట్ల మరింత ఆసక్తి పెరిగింది.పాఠశాల చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తురక కాశాలకు అవకాశం

### మంత్రి అజారుద్దీన్కు ఎమ్మెల్యే విజయరమణారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**



తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే ప్రభుత్వ పథకాలకు పెద్దపెల్లి జిల్లాలో తుర్కకాశ ముస్లింలకు అవకాశం కల్పించినట్లు తురక కాషా ముస్లిం కమిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ సల్మాన్ అన్నారు. తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ (టి జి ఎం ఎఫ్ సి) ద్వారా ప్రవేశపెట్టిన పథకంలో ఆన్లైన్ వెబ్సైట్లో పెద్దపెల్లి జిల్లా పేరు లేనందున వెబ్సైట్లో చేర్చుటకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావును కలవగా ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ కు వినతి పత్రం ఇచ్చి వెబ్సైట్లో వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని వారికి, తుర్కకాశాల ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .కదంబ పూర్ ఉపసర్పంచ్ షేక్ వలి, వార్డ్ మెంబర్ షేర్ అలీ, ఉపాధ్యక్షుడు సయ్యద్ రాజ్ మహమ్మద్, పఠాన్ కరీం, షేక్ అమిన్, షేకిమామ్ తదితరులు ఉన్నారు.

## కేరళ మోడల్ హై స్కూల్లో అలరించిన సైన్స్ ఫెయిర్. పలువురు విద్యార్థుల ప్రతిభ!!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 28(జనంసాక్షి) :**

మున్సిపల్ పరిధిలోని కేరళ మోడల్ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సిజ్జు ఎస్ నాయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిజు ఎస్ నాయర్, ఉప ప్రధానోపాధ్యాయులు స్మితా ఎస్ నాయర్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు.తల్లిదండ్రులు విద్యార్థుల సృజనాత్మకతపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.

